క్రీడలతో ఐక్యతాభావం



క్రీడాకారులకు జెర్సీలు అందజేస్తున్న చైర్ పర్సన్ పావనీ జంగయ్య

ఘట్‌కేసర్: క్రీడా పోటీలతో యువతలో ఐక్యతాభావం పెంపొం దుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు.బు ధవారం ఆమె స్థానిక గురుకుల్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు జెర్సీలు అందజే శారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తుందన్నారు. క్రీడలతో జాతీయ, అం తర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడమేగాక ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో జంగయ్య యాదవ్, కాం గ్రెస్ నాయకులు రాధాకృష్ణ, శ్రీరాములు, వ్యాయామ ఉపా ధ్యాయలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో బుధవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి హాజ రైన బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శం కర్‌గౌడ్, నాయకులు కొండల్ ముదిరాజ్, ఎల్లస్వామి, మహేష్, ప్రసాద్, శ్రీరాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కేపీఆర్ఐటీతో టీఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ సహకార ఒప్పందం



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

ఘట్‌కేసర్: మున్సిపాలిటీ పరిధిలోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజి నీరింగ్ కళాశాల (కేపీఆర్ఐటీ), టీఎన్ఎస్ ఇండియన్ ఫౌండేషన్ (టీఎన్ఎస్ఐఎఫ్)తో సహకార ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు బుధవారం కేపీఆర్ఐటీ వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డైరె క్టర్ ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ రవీంద్ర ఎల్లా ర్కర్, టీఎన్ఎస్ఐఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ రూపాబోస్రా ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్ర మలో అవసరమైన శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ గైడెన్స్ మార్గదర్శ కత్వం అందించేందుకు సంయుక్తంగా కృషి చేస్తారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమర్థవంతమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం పునాదిగా నిలుస్తుందన్నారు.

వాలీబాల్ శిక్షణా శిబిరం ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ గౌతంరావు

ఘట్‌కేసర్: అవుషాపూర్ విజ్ఞాన భారతీ ఇంజినీరింగ్ కళాశాల (వీబీఐటీ)లో బుధవారం హైదరాబాద్ జేఎన్టీయూ సౌత్ జోన్ ఇం టర్ యూనివర్సిటీ చాంపియన్‌షిప్ వాలీబాల్ జట్టు శిక్షణ శిబి రాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీబీఐటీ అధ్య క్షుడు ఎస్ గౌతంరావు, ప్రిన్సిపాల్ పీవీఎస్ శ్రీనివాస్‌తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ శిబిరంలో శిక్షణకు ఎంపికైన వారు ఈ నెల 18 నుంచి 22 వరకు కేరళలో జరుగనున్న వాలీబాల్ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చాంపియన్‌షిప్‌లో జేఎన్టీయూహెచ్ తరఫున ప్రాతినిథ్యం వహిస్తారు. కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ వాలీబాల్ టీం కోచ్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, వివిధ కళాశాలల వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

బోడుప్పల్: మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. చెంగి చర్ల 1వ డివిజన్‌లో రూ.1.70 కోట్లతో శివదుర్గనగర్‌లో డ్రైనేజీ పనులు, క్రాంతి కాలనీలో బీటీ రోడ్డు పనులు, మై విలాస్ కాలనీ, ధర్మక్షేత్ర కాలనీల్లో సీసీ రోడ్డు పనులకు, శివదుర్గ కాలనీలో పార్కుస్థలం అభివృద్ధి, ఏపీఫుడ్స్ కాలనీలో మిషన్ భగీరథ వాటర్ పైపులైన్ల పనులు, 15వ డివిజన్‌లో రూ 48 లక్షలతో అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. దశల వారీగా మౌలిక వసతులు కల్పిస్తు న్నామని, తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు అధిక ప్రాధాన్యనిస్తున్నట్లు వివరించారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు జంగయ్యయాదవ్, కిరణ్‌కు మార్‌రెడ్డి, యువనాయకులు యోగేష్‌యాదవ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇళ్లు మంజూరు చేయించాలి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కుర్మన్న

మల్లాపూర్: మున్సిపల్ కార్మికులకు 'ఇందిరా ఆవాజ్ యోజన' పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయించాలని బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారె డ్డికి బీఆర్‌టీయూ కాప్రా సర్కిల్ అధ్యక్షులు కుర్మన్న వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమానం వేతనం, కార్మికులు మరణిస్తే రూ.25 లక్షలు ఇన్సూరెన్స్ ఎక్స్‌గేషియా ఇవ్వాలని కోరారు. కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికులకు సరిపడ్డ పని ముట్లు, చెత్త ఎత్తడానికి ఇబ్బంది పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు.

పుర మహిళలకు చేయూత

- మహిళా శక్తి కింద గ్రూపు, వ్యక్తిగత రుణాల పంపిణీ
- కుటీర , చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుతో ఆర్థిక బలోపేతమే లక్ష్యం
- 13 పురపాలక సంఘాల్లో 7,245 మహిళా సంఘాలు

ఆర్థిక స్వావలంబనకు రూ.51 కోట్లు



సాక్షి,సిటీబ్యూరో: పురపాలక సంఘాల్లోని పేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ప్రభుత్వం మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 13 పురపాలక సంఘాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం కింద పేద మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా వివిధ ఉపాధి సంస్థలు, సూక్ష్మ, చిన్నతరహా పరి శ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు రూ.51 కోట్లు ఆర్థిక సాయం అందించేందుకు జిల్లా యంత్రాం గం కసరత్తు చేస్తోంది. జిల్లాలోని పీర్జాదిగూడ, బోడుప్పల్, నిజాంపేట, జవహర్‌నగర్, కొంపె ల్లి, దుండిగల్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూముకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్కేసర్, పోచారం పురపాలక సంఘాల్లో 7,245 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.ఆయా సంఘాల్లోని మహిళలకు ఉపాధి కల్పించేందుకు గాను రూ.51 కోట్లు ఆర్థిక సాయాన్ని అందజేసేందుకు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం లో 13 పురపాలక సంఘాల పరిధిలోని 130 గ్రూపులకు ఉపాధి కల్పనలో భాగంగా రూ.26 కోట్లు వెచ్చిస్తారు. వ్యక్తిగతంగా నిరుపేద మహి ళలు చిన్న తరహా ఉపాధి సంస్థల ఏర్పాటుకు సంబంధించి 900 మందికి రూ.25 కోట్లు అం దజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు అధికారయంత్రాంగం లబ్ధిదారులను గుర్తించే పనిలో నిమగ్నమైంది.

ఉపాధి సంస్థలివీ..

గ్రూపు సంస్థల్లో క్యాంటీన్లు, మీ సేవా కేంద్రం, ఈవెంట్ మేనేజ్మెంట్, స్ట్రీట్ వెండర్ కలెక్టివ్/ కోల్డ్ స్టోరేజీ యూనిట్లు, క్యాటరింగ్ సర్వీస్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ తదితరాలు ఉన్నాయి. వ్యక్తి గత విభాగంలో కూరగాయలు, పండ్ల దుకాణాలు, బేకరీ, డెయిరీ, డెయిరీ ప్రొడక్ట్స్, మైక్ సెట్స్, సౌండ్‌సెట్స్, బ్యూటీ వెల్‌నెస్ సెంటర్లు, టెంట్ హౌస్, ఫ్యాన్సీ స్టోర్, కిరాణ జనరల్ స్టోర్, ఫుడ్‌కు సంబంధించిన దుకాణాలు ఉన్నాయి.

పురుగు మందుల వాడకం అనర్థదాయకం

- శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవి ద్యాలయం ఉపకులపతి డా.రాజిరెడ్డి
- పొన్నాల్‌లో కూరగాయల రైతులతో ముఖాముఖి



ముఖాముఖిలో అధికారులు



కూరగాయ పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

శామీర్‌పేట్: మోతాదుకు మించి క్రిమి సంహారక మందుల వాడకం అనర్థదాయకమని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ డా.రాజి రెడ్డి అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం , పొన్నాల్ గ్రామంలో విశ్వవిద్యాలయ కూర గాయల పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో కూరగా యల సాగు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ డా. రాజిరెడ్డి రైతులకు పలు సూచ నలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎఫ్‌పీఓ (కమిటీ)గా ఏర్పడి ప్రభుత్వ రాయితీలను సద్వి నియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాల న్నారు. కూరగాయలు ఎక్కువగా సాగు చేసే పొన్నాల్, బాబాగూడ గ్రామాలను దత్తత తీసు కోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగించి ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వర్సిటీ ప్రతినిధులకు సూచిం చారు. అనంతరం తీగ జాతి కూరగాయల్లో వైరస్, తెగుళ్లు, పురుగులు, ఎరువుల యాజమాన్య పద్ధతులపై చర్చించారు. కార్యక్ర మంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. భగ వాన్, పరిశోధన సంచాలకులు డా. లక్ష్మీనారా యణ, జోనల్ హెడ్ డా. సురేష్‌కుమార్, కూరగా యల పరిశోధన హెడ్ డా. అనిత, డీహెచ్ఎస్ఓ శ్రీధర్, ఉద్యాన అధికారి శిల్ప, డా. నిఖిల్, ఉమ్మడి శామీర్‌పేట మండల ఉద్యాన అధికారి రేణుక, పొన్నాల్, బాబాగూడ, బొమ్మరాశిపేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

16 నుంచి 19 వరకు

సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

- 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు
- జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి గోపాల్‌రావు వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ దేశాల మేరకు ఈ నెల 16 నుంచి 19 వరకు సీఎం కప్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువ జన, క్రీడల శాఖ అధికారి గోపాల్‌రావు తెలి పారు. 16న హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూ ల్‌లో యోగా, చెస్, జూడో, హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. కీసర ఓఆర్ఆర్ ప్రాంతంలో సైక్లింగ్,, లాలాగూడలో బాక్సింగ్ సెలక్షన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. 17న హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ సెలక్షన్లు ఉంటా యన్నారు. ఓల్డ్ అల్వాల్‌లో స్విమ్మింగ్ క్రీడా కారుల ఎంపికలు జరుగుతాయన్నారు. 18న కబడ్డీ, అథ్లెటిక్స్, ఉప్పల్ భగాయత్‌లో బ్యాడ్మిం టన్ జట్ల ఎంపిక ఉంటుందన్నారు. ఉప్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో కిక్ బాక్సింగ్, అల్వాల్ పల్లవి స్కూల్‌లో నెట్ బాల్ సెలక్షన్లు నిర్వహిస్తార న్నారు. 19న జింఖానా గ్రౌండ్‌లో బాస్కెట్ బాల్ సెలక్షన్లు ఉంటాయన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్లతోపాటు పాల్గొన్న క్రీడాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫి కెట్లు అందజేస్తారన్నారు. జిల్లా స్థాయిలో గెలు పొందిన క్రీడాకారులు ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తి గల క్రీడా కారులు వయసు ధృవీకరణ పత్రం, 10వ తరగతి మెమో, 2 పాస్ పోర్ట్ ఫొటోలు, ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరా లకు 9912770801, 7660919518 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

శామీర్‌పేట్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సం ఘం కొల్తూర్ గ్రామశాఖ నూతన కార్యవ ర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా తొర్రి మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఎల్లేష్, రాజు, ప్రధాన కార్యదర్శిగా గణేష్, కోశాధి కారిగా ఎల్లేష్ ఎన్నికయ్యారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు మల్లేష్ పేర్కొన్నాడు.

కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగుల ధర్నా

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖకు చెందిన సమగ్ర శిక్షా ఉద్యోగులు, సిబ్బంది బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. నిరవధిక సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న సమగ్ర శిక్షా సిబ్బంది విధులకు గైర్హాజ రయ్యారు. విద్యాశాఖలో జిల్లా స్థాయిలో ఏపీవోలు, డీపీవోలు, సాంకేతిక నిపుణులు పని చేస్తుండగా, మండల స్థాయిలో కంప్యూ టర్ సహాయకులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవలను అందించే భవిత కేం ద్రాల్లో ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు పని చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులు, ప్రత్యేక అధికారులు, ఏఎస్ఎంలు, పీఈటీలు, అకౌంటెంట్లు, కంప్యూటర్ సహాయకులు, వంట పనివారు. వాచ్‌మెన్లు, స్వీపర్లు, స్కావెంజర్లు సమ్మెలోకి వెళ్లటంతో విద్యాశాఖపై తీవ్ర ప్రభావం పడుతోంది. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ క్రమబద్ధీక రించాలని, ఇప్పటివరకు పేస్కేల్ కల్పిం చాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సం ఘం జిల్లా నేతలు జగదీశ్వర్, ఫణి తదిత రులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి పల్లకిసేవ

అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని శ్రీబాలాజీ వేం కటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవం గా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి పల్లకి సేవ, సాయంత్రం పురవీధుల్లో స్వామివా రిని హనుమంత వాహనంపై ఊరేగిం చారు. మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

అల్వాల్: అంగన్‌వాడీల డిమాండ్ సాధనకు 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐ టీయూ) మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కార్య దర్శి శోభారాణి పిలుపునిచ్చారు. బుధ వారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ.26 వేలు జీతం చెల్లించాలని, బకా యిలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయమ్మలకు రూ. లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, రిటైర్మెంట్ పెన్షన్ రూ.1000 చెల్లించాలన్నారు. నేడు హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కోశా ధికారి ఉన్నికృష్ణన్, అంగన్‌వాడీ జిల్లా నాయ కులు రాణి, షాహిద్, దేవి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మల్లాపూర్: నాచారం ఈఎస్ఐ ఆస్పత్రి సూపరిండెంటెండ్‌గా డాక్టర్ గీతా బుధవారం బాధ్యతలు చేపట్టారు. రెండే ళ్లుగా ఆసుపత్రి సూపరిండెంటెండ్‌గా పనిచే సిన డాక్టర్. కమల ఈఎస్ఐ ఆసుపత్రిలోనే విధులు నిర్వహించనున్నారు. పలువురు డాక్టర్లు, అన్ని విభాగాల సిబ్బంది సూపరిం డెంటెండ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.

గణిత ఒలింపియాడ్‌కు దరఖాస్తుల ఆహ్వానం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఓ కృష్ణమోహన్

ఘట్‌కేసర్: శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 15న అవుషాపూర్ ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలలో గణిత ఒలి పియాడ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు కళాశాల అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణ మోహన్ తెలిపారు. బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 5 నుంచి 10వ తరగతి చదువుతున్న స్టేట్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇందుకు అర్హులన్నారు. పరీక్షకు ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేద ని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతి అం దజేస్తామన్నారు. సరియైన సమాధానానికి ప్రశ్నకు నాలుగు మార్కులు, తప్పు సమాధానా నికి ఒక మార్కు మైనస్ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 8142992999 నంబర్‌ను సంప్రదిం చాలని సూచించారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నాం



క్రీడలను ప్రారంభిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని బోడుప్పల్ మేయర్ తోట కూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వస్తున్న సీఎం కప్– 2024 కార్యక్రమాన్ని కమిషనర్ రామలింగంతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రభుత్వం అన్ని రకాల క్రీడలను ప్రోత్స హిస్తోందన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల, జేజీఆర్ స్కూల్, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బీఎంఆర్ ఎస్, సిద్ధార్థ, కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్, ఎస్ఆర్‌డీజీ స్కూల్, బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెంగిచర్ల మండల పరిషత్ ఉన్నత పాఠశాల, బచ్‌పన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికి శోర్‌గౌడ్, కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, చీరాల నర్సింహ్మా, మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ జాన్‌పాల్‌రెడ్డి తదితరులున్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి

బోడుప్పల్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ పుడమి స్కూ ల్‌లో మేడిపల్లి పోలీసులు, ట్రాఫిక్ పోలీస్, షీ టీమ్స్ సంయుక్తాధ్వర్యంలో బుధవారం నిర్వ హించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసపూరిత ఫోన్‌కాల్స్‌పై అనుమానం వస్తే 1930 నంబ రును సంప్రదించాలని సూచించారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీ టీమ్స్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఘట్కేసర్ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, షీ టీమ్స్ ఏఎస్సై నళిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు



ఇరుజట్లతో స్థానిక నాయకులు

మేడ్చల్‌రూరల్: క్రీడలతో శారీరకం, మానసికం గా బలోపేతమవుతామని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లిఖార్జున్ ముదిరాజ్ అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ గ్రౌండ్‌లో రెండో రోజు కొనసాగాయి. మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల జట్లకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సి లర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు మేడ్చల్ మండలంలో..

మేడ్చల్: ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగం గా సీఎం కప్ పేరుతో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖోఖో తదితర విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు.

యువకుడి అదృశ్యం



సాయికిరణ్ (ఫైల్)



అఖిల్ (ఫైల్)

జవహర్‌నగర్: ఇంటి నుండి బయటికి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగు లోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరా లిలా ఉన్నాయి. బాలాజీనగర్‌కు చెందిన కత్తి స్వర్ణలత చిన్న కుమారుడు సాయికిరణ్ ఈ నెల 8న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. అతడి ఆచూకీ కోసం గాలించినా ఆచూకీ తెలియ కపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మందలించాడని విద్యార్థి..

తండ్రి మందలించడంతో మనస్తాపానికి లోనైన ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన జవహర్‌న గర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. దమ్మాయిగూడ సాయిసిద్ధార్థ కాలనీకి చెందిన రమేష్ కుమారుడు అఖిల్ (15) సాయి సిద్ధార్థ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. అతను తరచూ అక్కతో గొడవ పడుతుండటంతో తండ్రి మందలించాడు. దీంతో ఈ నెల 10న రాత్రి కుటుంబ సభ్యులకు చెప్పకుండా బయటికి వెళ్లిన అఖిల్ తిరిగిరాలేదు. అతడి కోసం గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

మేడ్చల్‌రూరల్: గంజాయి విక్రయిస్తున్న ఆరు గురు వ్యక్తులను మంగళవారం రాత్రి ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీ సుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుండ్లపోచంపల్లికి చెందిన దీపక్‌కుమార్, మహ మ్మద్ షరీష్, ఇస్మాయిల్ దుండిగల్‌లోని ఓ ఇం జినీరింగ్ కళాశాల విద్యార్థులకు గంజాయి విక్ర యిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం రాత్రి దాడి చేసి వారి నుంచి 7.46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే బిహార్‌కు చెందిన మిలాన్‌కుమార్, మనీష్‌కు మార్, అఖిలేష్‌కుమార్ మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో వారిని అదుపులోకి తీసుకుని 1.138 కిలోల గంజాయి స్వాధీనం చేసుకు న్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యువకుడి దారుణ హత్య



మహిపాల్ మృతదేహం



మహిపాల్ (ఫైల్)

కీసర: ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని హరి దాస్‌పల్లి శివార్లలో మంగళవారం రాత్రి చోటుచే సుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఉదయం హరిదాస్‌పల్లి నుంచి దమ్మాయిగూడకు వెళ్లే రోడ్డు పక్కన రక్తపు మడుగులో పడి ఉన్న యువకుడిని గుర్తిం చిన స్థానికులు పోలీసులకు సమాచారం అం దించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీ సులు మృతుడు సిద్దిపేట జిల్లా, కుకునూరుపల్లి మండలం, లక్దారం గ్రామానికి చెందిన మహిపాల్‌యాదవ్(26)గా గుర్తించారు. మహి పాల్ యాదవ్ కొన్నేళ్ల క్రితం తండ్రి కనకయ్య, తల్లి లక్ష్మీనర్సమ్మతో కలిసి కాప్రా ఎల్లారెడ్డిగూ డలో నివాసం ఉంటూ డీజే ఈవెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి దమ్మాయి గూడలోని ఓ వైన్‌షాప్ వద్ద స్నేహితులతో మద్యం కొనుగోలు చేసి హరిదాస్‌పల్లి సమీపం లోని నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లినట్లు తెలిసిం ది. మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో స్నేహి తులే కత్తితో పొడిచి హత్య చేసినట్లు సమాచారం . ప్రేమ వ్యవహారమే హత్యకు కారణమై ఉండ వచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుప త్రికి తరలించారు. మృతుడి తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని చిన్నారి మృతి



జయశ్రీ (ఫైల్)

జవహర్‌నగర్: గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ చిన్నారి మృతిచెందిన సంఘటన జవహర్‌న గర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరా లిలా ఉన్నాయి. జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజే ఆర్‌నగర్‌కు చెందిన పూస చంద్రశేఖర్ ఆటోడ్రై వర్‌గా పని చేస్తున్నాడు. అతడికి భార్య లక్ష్మీ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి చిన్న కుమార్తె పూస జయశ్రీ (18 నెలలు) బుధవారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే సమయంలో వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం చిన్నారిని ఢీ కొట్టి వెళ్లిపోయింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్నారి మృతితో తల్లి దండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.